క్లుప్తంగా

సమస్యలపై నిరంతర పోరాటం

కల్వకుర్తి రూరల్: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునగాల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తాండ్ర పాఠశాలలో సంఘం సభ్యత్వం చేపట్టారు. మండల శాఖ అధ్యక్షుడిగా మహేందర్‌ను ఎంపికయ్యారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

కొల్లాపూర్: పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీ తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా ఈ–సేవ కార్యక్రమంలో భాగంగా జెండాను ఆయన ఎగురవేశారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛతపై ప్రమాణం చేయించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.

అక్షరాభ్యాసంపై దృష్టి

మన్ననూర్: అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న 3–6 ఏళ్ల లోపు పిల్లల అక్షరాభ్యాసంపై టీచర్లు దృష్టి పెట్టాలని ఏసీడీపీఓ కమల అంగన్‌వాడీ టీచర్లుకు సూచించారు. మన్ననూర్‌లోని రైతు వేదిక ప్రాంగణంలో పోషణ్ బీ పడావ్ బీ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 0–3 ఏళ్ల లోపు పిల్లలకు నవ చేతన, 3–6 ఏళ్ల లోపు పిల్లలకు ఆదర్శశాల అవగతం చేయాల్సిన తీరును వివరించారు. అనంతరం గ్రామస్తులలో అవగాహన పెంచేందుకు గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, సువర్ణ, స్వర్ణ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు కంటి వైద్య శిబిరం

కందనూలు: జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం సుశీల నేత్రాలయ హైదరాబాద్ వారి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి మాట్లాడారు. శిబిరంలో 100 మంది నేత్ర పరీక్షలు చేయించుకున్నారని అవసరమైన వారందరికీ రక్త పరీక్షలు, బీపీ కంటి స్క్రీనింగ్, ఉచితంగా చేసి అవసరమైనటువంటి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సుశీల నేత్రాలయ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటశెట్టి, నేత్రాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ



కల్వకుర్తి రూరల్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పంతో 10, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో 98 శాతం మార్కులు సాధించిన 120 మంది విద్యార్థులకు విద్యా సంకల్ప, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, స్టూడెంట్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెక్కులను క్లబ్ ఇంటర్నేషనల్ సహకారంతో పంపిణీ చేశారు. దాదాపు రూ.12 లక్షల చెక్కులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ, సిద్దా సూర్య ప్రకాష్ రావు, గార్లపాటి శ్రీను, సుజాత రమేష్, మాజీ యాదా నాగేశ్వర్, నులి వెంకట రమణ మూర్తి, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లమల వాసికి పీహెచ్‌డీ



అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతం అచ్చంపేటకు చెందిన ఏలె కిరణ్ పీహెచ్‌డీ పట్టాను పొందాడు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఏలే కిరణ్ కుమార్ 'ఏ స్టడీ ఆన్ లెర్నింగ్ మ్యాథమెటిక్స్ ఎట్ సెకండరీ లెవెల్ ఇన్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై డాక్టర్ పారిపల్లి శంకర్ పర్యవేక్షణలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డీ పట్టాను పొందాడు. కిరణ్ అచ్చంపేట ప్రాంతంలో జూనియర్, డిగ్రీ, బీఈడీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ పని చేశారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ: మండలంలోని జూపల్లిలో ఇటీవల అనారోగ్యంతో నాయిని శాంతమ్మ మృతిచెందింది. ఈ మేరకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు సమకూర్చిన రూ.10 వేలను బుధవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జగపతి బాధిత కుటుంబానికి అందజేశారు.



ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ పరుశునాయక్



వెల్దండ తహసీల్దార్ కార్యాలయంలో..



లింగాల మండల పరిషత్ కార్యాలయంలో..

ఘనంగా ప్రజాపాలన వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్, గ్రామ పంచాయతీ, పోలీస్‌స్టేషన్, విద్యుత్, వివిధ పార్టీల కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సంబంధిత అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలన ఆరంభమైందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. తెలకపల్లి, కల్వకుర్తి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్, లింగాల, వెల్దండ, ఉప్పునుంతల, పెద్దకొత్తపల్లి, చారకొండ, బల్మూరు, కోడేరు, ఎంపీడీఓలు శ్రీనివాసులు, వెంకట రాములు, అంజనేయులు, లక్ష్మీదేవి, లింగయ్య, చంద్రశేఖర్, సత్యపాల్‌రెడ్డి, మోహన్‌లాల్, నాగేందర్, శంకర్, రాఘవులు, శ్రావణ్‌కుమార్, బిజినేపల్లిలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తహసీల్దార్లు, ఎస్‌ఐలు, నాయకులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో..



పెంట్లవెల్లి మండలం ఎంగంపల్లి తండాలో..



బల్మూర్ పోలీస్ స్టేషన్‌లో..



చారకొండలో..



తాడూరు సింగిల్ విండో కార్యాలయం వద్ద ..



తాడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ..



తిమ్మాజిపేటలో ఎంపీడీఓ కార్యాలయంలో..

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



❖ తిమ్మాజిపేటలో బీజేపీ మండల అధ్యక్షుడు యశ్వంత్ జాతీయ జెండాను ఎగుర వేశారు. పార్టీ సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి, బాలస్వామి, నారాయణ, రాఘవేందర్ గౌడ్, హనుమంతు, శివ యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

❖ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజు ఇది అన్నారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులకు నివాళులర్పించారు.

❖ బిజినేపల్లి: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బిజినేపల్లి ప్రధాన చౌరస్తాలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అమరవీరుల త్యాగం మరవలేనిది..



కందనూలు: నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని.. వారి త్యాగం ఎన్నటికీ మరవలేనిదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రజాకార్ల ఆకృత్యాలకు గోరి కట్టి.. దొరల గడీలోని బానిసత్వానికి సమాధి కట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసాన్ని, అమరవీరుల త్యాగాన్ని స్మరించుకునే చరిత్రాత్మక రోజు ఇది అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్‌గౌడ్, నాయకులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, తిరుపతయ్య, నరేశ్ ఆచారి, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

లింగాల: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చదువుతో పాటు మేధస్సుకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. పలు పాఠశాలలకు చెందిన అండర్–14, 17 విభాగాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా విభాగాలలో 20 మంది క్రీడాకారుల చొప్పున మొత్తం 60 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారికి త్వరలో డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో ఎస్జీఫ్ జిల్లా కార్యదర్శి పాండు, ఎంపీడీఓ చంద్రశేఖర్, కస్తూర్బా ఎస్ఓ వారద, పీడీలు వెంకటేశ్వర్లు, వసంత్‌కుమార్, నరేందర్, సూర్యనారాయణ, ఆంజనేయులు, పీఈటీ పద్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ బషీర్‌అహ్మద్

కోడేరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ భాస్కర్‌శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మండల స్థాయి ఎస్‌టీఎఫ్ గ్రేమ్స్ నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు పాల్గొని కబడ్డీ, ఖోఖో ఆడారు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం విశ్వకర్మ భగవాన్ యజ్ఞ పూజా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్ ఉత్సవ మూర్తికి శోభాయాత్ర నిర్వహించారు. కేరళ వాయిద్య బృందం, మహిళల కోలాటం, భజనల మధ్య ఊరేగింపు శోభాయమానంగా సాగింది. అచ్చంపేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. అచ్చంపేట, కల్వకుర్తి, పెంట్లవెల్లి, వెల్దండలలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, తాడూరు చెన్న కేశవ ఆలయం, లింగాలలో విశ్వకర్మ ఆలయం, తెలకపల్లి మండల కేంద్రంలో విశ్వకర్మల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బిజినేపల్లిలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అమ్రాబాద్ హనుమాను దేవాలయంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పూజలు చేశారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



నాగర్‌కర్నూల్‌లో విశ్వకర్మ భగవాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వద్దు

బల్మూర్: పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దని డీడబ్ల్యూఓ రాజేశ్వరి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. బల్మూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని రాంనగర్ రైతు వేదికలో నిర్వహించిన పోషన్ అభియన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు డీడబ్ల్యూఓ పాల్గొని మాట్లాడారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు వంటల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ దమయంతి, సూపర్‌వైజర్లు నిర్మల, బిపాష, సునీత, గిరిజ, పోషన్ అభియాన్ కొఆర్డినేటర్ పార్వతి, లింగాల, బల్మూర్, ఉప్పునుంతల మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

తిమ్మాజిపేట: ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి, గొరిట, తిమ్మాజిపేట, గుమ్మకొండ, కోడుపర్తి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఎస్టీయూ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌తో ప్రభుత్వం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలన్నారు. మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, యూనియన్ సభ్యులు వెంకటస్వామి, కార్తీక్, అమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: ఎస్టీయూ కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల నూతన కమిటీలను జిల్లా అధ్యక్షు డు ఎస్.మురళి, పరిశీలకులు ఎస్.ఈశ్వర్ సమక్షంలో బుధవారం ఎన్నుకున్నారు. కొల్లాపూర్ మండల అధ్యక్షుడిగా జి.వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చంద్రుడు, పెంట్లవెల్లి మండల అధ్యక్షుడిగా పి.హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా బి.కురుమయ్య, జిల్లా కౌన్సిలర్లుగా జాకీర్ హుస్సేన్, జి.కురుమయ్య, ఎం.శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

రెవెన్యూ సిబ్బందికి అవగాహన

వెల్దండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సిబ్బంది, గ్రామ పరిపాలన అధికారి(జీపీఓ) అధికారులకు తహసీల్దార్ కార్తీక్‌కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో మరణించిన వారు పేర్లు తొలగించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ శంకర్, జీపీఓలు, తదితరులు ఉన్నారు.

ఫొటో ఎక్స్‌పోకి భారీగా తరలిరావాలి

నాగర్‌కర్నూల్ రూరల్: హైదరాబాద్‌లో నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 19, 20, 21 నిర్వహించే ఫొటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలని వీరేందర్‌గౌడ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫొటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

కల్వకుర్తి రూరల్: మండలంలోని సుద్దకల్ గ్రామానికి చెందిన లక్ష్మయ్య (45) మంగళవారం గ్రామ శివారులోని నల్లకుంటలో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో పడి మునిగాడు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆదేరోజు రాత్రి వరకు గాలించారు. బుధవారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో మృతుడి భార్య అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

కందనూలు: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో చెవ్వ కళావతమ్మ, జగదీశ్వరయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రమోద్ కుమార్, శ్రీధర్‌లు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి రూరల్: గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న రోజువారి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల గేట్ ఎదుట కార్మికులు చేపట్టిన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రవి, అలివేలు, సంతోష, ఆంజనేయులు, లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

బల్మూర్: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్న రోజు వారి వర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట వర్కర్లు నిరసన తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూలిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీకాంత్‌కు అందజేశారు. బాణాల, చెంచుగూడెం ఆశ్రమ పాఠశాలలు, కొండనాగుల ఎస్టీ వసతి గృహం వర్కర్లు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న హాస్టల్ వర్కర్లు

కొల్లాపూర్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట హాస్టల్ వర్కర్లతో కలిసి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివవర్మ ధర్నా నిర్వహించారు. వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రావుకు అందజేశారు. దామోదర్, వెంకటేష్, సలీం, రాజు, శారదమని, బాలస్వామి, రమణమ్మ తదితరులు ఉన్నారు.

ప్రధాని నరేంద్రమోదీతోనే అభివృద్ధి

కందనూలు: ప్రధాని నరేంద్రమోదీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి దన్నోజు నరేషాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు అతినరపు తిరుపతయ్య, నారాయణ చారి, సుధాకర్ రెడ్డి, నాయకులు బాబుసాగర్,

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైద్యురాలు రమ్య సౌజన్య ప్రారంభించారు. కార్యక్రమంలో బాబీ దేవ్, మొగిలి దుర్గాప్రసాద్, బోడ నరసింహ, రాంభూపాల్ రెడ్డి, నరేష్ గౌడ్, రామచంద్రా రెడ్డి,రాఘవేందర్ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, చందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోదీ జన్మదినం

అచ్చంపేట రూరల్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బుధవారం అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్‌గౌడ్, రామోజీ, రేణయ్య, బాలాజీ, రవీందర్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో రక్తదానం చేస్తున్న నాయకులు

బీజేపీ నాయకుల రక్తదానం

కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు రక్తదానం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్‌రావు మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. సందు రమేష్, కేతూరి నారాయణ, శేఖర్‌గౌడ్, ధారాసింగ్, జగ్గారి శ్రీధర్‌రెడ్డి, కాడం శ్రీనివాస్, కడ్తాల కృష్ణ, సాయిరాం ఉన్నారు.

సంక్షిప్తంగా..

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

పెద్దకొత్తపల్లి: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని పీహెచ్‌సీ వైద్యాధికారి నారాయణస్వామి అన్నారు. బుధవారం తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 82 మంది రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. మురుగు నిల్వ ప్రదేశంలో ఫినాయిల్ పిచికారీ చేశారు. సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, బీఈఓ మల్లికార్జున్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీకాంత్, ఏఎన్ఎం నాగమణి , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల సర్వే

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు బుధవారం సర్వే చేయించారు. గ్రామంలోని నాగర్‌కర్నూల్–జడ్చర్ల ప్రధాన రహదారికి అతి సమీపంలో సర్వే నెంబరు 19 ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇటీవల తహసీల్దార్‌కు, ఎంపీడీఓకు, సర్వే ల్యాండ్స్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో సర్వే డిపార్ట్‌మెంట్ డీఈ సుదర్శన్ స్థానిక అధికారులతో కలిసి సర్వే చేశారు. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన ఫిర్యాదురులకు తెలిపారు.

అచ్చంపేట తరలిన బీజేపీ శ్రేణులు



చారకొండ: మాజీ మ్మెల్యే గువ్వల బాలరాజు భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా అచ్చంపేటకు వస్తున్న సందర్భంగా మండల అధ్యక్షుడు చెలమోని కృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, యువకులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడి 75 వ జన్మదిర వేడుకలు నిర్వహించారు. నాయకులు శ్రీకాంత్, రవిందర్, కిరణ్, వరికుప్పల శ్రీను, సీమర్ల సత్యం, ఎల్మశెట్టి పర్వతాలు, గోపాల్, కొక్కురి అంజి, రంగారాతి శ్రీకాంత్, యువకులు, తదితరులు ఉన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పలు కూడళ్లలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించగా, ఇద్దరు మద్యం తాగి పట్టుబడ్డారు. బుధవారం వారిని కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి కావ్య జడ్చర్లకు చెందిన రాజశేఖర్‌కు ఒకరోజు జైలుతో పాటుగా రూ.100, కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్‌కు చెందిన బాలకృష్ణ గౌడ్‌కు ఒకరోజు జైలుశిక్షతో పాటుగా రూ.600 జరిమానాను విధించారని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

కోడేరు: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ భూమిపూజ నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.